


అమరసంధ్యవేళ దీపం బుడ్లలో చమురు పోస్తూ కూర్చున్నది కామేశ్వరి. మగపిల్లలిద్దరూ అంత వరకూ కర్రముక్కలతో సినీ మోడల్ యుద్ధం చేస్తుంటే తల్లి రెండు అంటించే సరికి వీధిలోకి పరుగెత్తారు. ఏడ్పే చంటిదాన్ని ఆడిస్తున్నది పెద్దపిల్ల.

అప్పుడే గుమ్మం ముందు కొచ్చి ఆగింది ఓ చిన్న కారు. ఎవరో పెద్ద గొంతుతో అరిచి చెపుతున్నారు— 'అదే ధర్మారావుగారి ఇల్లు' అని.

'ఈ వేళప్పుడు వచ్చే అతిథులెవరబ్బా? అందులోనూ కారులో వచ్చిన వాళ్ళు? !' ఆశ్చర్యం కంటె ఎక్కువైన ఆందోళనతో తల ఎత్తి గుమ్మంలోకి చూసింది కామేశ్వరి. ఆ కారులోంచి ఖరీదు గల అలంకరణతో దిగిన యువతి గుమ్మడిపండ్ల లాంటి తన ఇద్దరు పిల్లల్ని తీసుకుని మెట్లెక్కుతుంటే గబుక్కున లేచి, చీరకొంగుని భుజం

చుట్టూ కప్పుకొని, "రండి... రండి" అంది, వాళ్ళెవరో తెలియకపోయినా, ఇంటికి వచ్చిన అతిథులను ఆహ్వానించడం గృహిణి కర్తవ్యం కదా అనే భావంతో వినయ విన్రమతంతో. మనసు మాత్రం ఆమెను 'ఎక్కడో ఎప్పుడో చూసినట్లు ఉంది' అనుకుంది కాని, ఎక్కడ చూసింది గుర్తు రావడం లేదు.

తల్లికంటే పిల్లే నయం. గబుక్కున మూలనున్న పీరివాను తీసుకొచ్చి పరిచింది కూర్చోండి అన్నట్లు.

ఆమెకు గబుక్కున స్ఫురణ కొచ్చింది. భర్త 'వస్తా'రని చెప్పిన ఆఫీసరుగారి భార్య కాదు గదా? 'అయ్యో! ఇప్పు డెలా?' అనుకుంది మనసులో కలవరపాటుతో. 'మొన్న సాయంత్రానికే కాఫీగుండ, చక్కెర నిండుకున్నాయి. నిన్నటినుంచి అప్పు తెచ్చుకుంటూ కాలక్షేపం చేస్తున్నారు. నెలాఖరు రోజులు— ఇల్లు అయ్యవారి నట్టిల్లులా ఉంది. చేతిలో పయాపైసా లేదు. ఇప్పు డేది దారి? ఈ అతిథులను ఎలా సత్కరించడం? అందులో భర్త పని చేసే ఆఫీసులోని ఆఫీసరుగారి భార్యను... పులిమీద పుట్రలా ఈమె ఆగమనం... ఈవిడ గారి కిప్పుడే ఖాళీ దొరికింది కాబోలు రావడానికి?' మనసు దుఃఖంతో, ఏవగింపుతో నిండిపోయింది.

నాలుగు రోజుల క్రితం ధర్మారావు చెప్పాడు: 'ఇప్పుడు వచ్చిన ఆఫీసరు మన వాడేను. చాలా మంచివాడు కూడాను. కులాభిమానం ఎక్కువ. నన్ను పిలిచి, "మన వాళ్ళను నలుగుర్ని పరిచయం చేయవోయ్. ఓ రోజు మా ఫామిలీని పంపిస్తాను మీ ఇంటికి. మీ వాళ్ళను కూడా పరిచయం చేద్దువు గాని" అని చెప్పారు. బహుశా రెండు మూడు రోజుల్లో వాళ్ళ ఫామిలీని పంపించే వచ్చు మనింటికి.' అప్పటికి ఉంటా యుంటూ నేతితో చేసిన మిఠాయిలు, మిక్చర్ కొని తెచ్చాడుకూడా. మూడు రోజులు గడిచి పోయాయి వాళ్ళ కోసం ఎదురుచూట్టంలో. కాని, ఎవరూ రాలేదు. వస్తారనే ఆశా కనిపించలేదు వాళ్ళకు. 'మీది మరీ చాదస్తం, ఆఫీసరు గారి భార్య మన బోటి పేద కుటుంబాన్ని పావనం చేయడానికి వస్తుందా? ఆవిడ వెళ్ళాలంటే ఈ ఊళ్ళో గొప్పవారిళ్ళు చాలానే ఉన్నాయి — స్నేహం చేసుకోవడానికీ, బంధుత్వాలనుకలుపుకోవడానికీను,' అని ఈసడించేస్తూ ఈ రోజు పొద్దున్నే పిల్లలు చిరుతిళ్ళ కోసం పేచీ పెడుతుంటే అబ్బురంగా దాచిన ఆ మిఠాయిలను, మిక్చర్ను పెట్టేసింది తలా కాస్త.




'రారులే... మనింటి కెందు కొస్తారు?' అనుకుంటుంటే ఈమెగారు తీరుబడిగా వేంచేశారన్న మాట. 'గొప్ప వాళ్ళకు పేదవాళ్ళ అవస్థలు, ఆర్థికమైన ఇబ్బందులు ఎలా తెలుస్తాయి?' పిలవని పేరంటంగా వచ్చిన ఆ ఆఫీసరుగారి భార్యమీద పీకలమొయ్యా కోపం వచ్చింది కామేశ్వరికి. కాని, అతి కష్టంగా తమాయించుకుని మొహం మీదికి నవ్వు పులుముకుంది. లోపల కసిగా ఉంది. కాని, ఆమె ముందు తమ లేమి ఎక్కడ బయట పడిపోతుందో అనే బాధా ఉంది. ఆమెను సత్కరించడానికి, కూర్చోబెట్టి మర్యాద చేయడానికి తగిన అనువమన్నా లేదే అనే దిగులు ఉంది.

"అయ్యో! మీ రలా నిలబడే ఉన్నారు. మీరుకూడా కూర్చోండి." పీట మీటినట్లు లేకపోయినా, ఆమె స్వరం కోమలంగా, మృదువుగానే ఉంది. ఆ పిల్లల చేతుల్లో ఉన్న పొట్లాలను కామేశ్వరి కూతురికి అందిస్తూ, "తీసుకో, అమ్మా" అం దామె నవ్వు మొహంతో— తీసుకోనా, వద్దా అన్నట్లు తల్లి మొహంలోకి చూస్తూ తటపటాయించ సాగిం దా పిల్ల.

అని తీసి దాచకపోతే కరటక, దమనకు ల్లాంటి తన కొడుకులు వచ్చి అవి కాస్తా అక్కడే గుటుక్కు మనిపించి తన పరువు కాస్తా ఎక్కడ తీస్తారో అనే భయంతో కామేశ్వరి చూసింది. తల్లి ఇంగితం గ్రహించిన పిల్ల సిగ్గు పడుతూనే వాటిని అందు కొని లోపల జాగ్రత చేసి వచ్చింది.

"రేపు మా చిన్నమ్మాయి పుట్టిన రోజు పండుగ చేస్తున్నాము. మీ రంతా తప్పకుండా రావాలి" అంటూనే ఆమె కామేశ్వరి వైపు తీక్షణంగా చూస్తూ, "ఆరే, కాముడూ, నువ్వా! ?" అంది ఉద్వేగంతో, గబుక్కున. కామేశ్వరి తెల్ల బోయింది— 'ఈమెకు నేను తెలుసా?' అనుకుంటూ.

"అలా చూస్తావేం, కామేశ్వరీ? నేను ... రామలక్ష్మిని. న న్నింకా గుర్తు పట్టలేదూ? అవును, ఎలా గుర్తుం టుంది? చాలా సంవత్సరాల తరవాత కలుసుకున్నాము కదూ?" ఆమె లేచి సంతోషంతో కామేశ్వరి చెయ్యి పట్టు కుంది. "మీరూ, మేమూ రాజమండ్రి ఇన్నీసుపేటలో ఎదురు బదురు ఇళ్ళలో ఉండేవాళ్ళం. మీరు మేడలో ఉండే వారు, మేము ఎదురుగా ఉన్న పెంకు టింట్లో రెండు గదుల వాటాలో ఉండే వాళ్ళం." ఆమె వెనుకటి సంగతులతో గుర్తు చేయసాగింది. పిల్లలు పెద్దవాళ్ళ వైపు చూస్తున్నారు సంభ్రమంగా.

'అవును.' కామేశ్వరికి తన బాల్యం నాటి సంఘటనలు గుర్తు రాసాగాయి. తన చిన్నతనంలో తండ్రి సంపద తరిగి పోకముందు తమ కుటుంబం ఓ పెద్ద మేడలో ఉండేది. ఆ మేడ ఎదురుగా చిన్న పెంకుటిల్లు. దానిలో రెండు కుటుంబాల వారు కాపురం ఉంటుండే వారు. వారిలో ఓ కుటుంబం తమతో అతి సన్నిహితంగా మెలిగేవారు. ఇల్లాలు ఇంటి పనుల్లో అప్పుడప్పుడూ సాయం చేస్తుండేది. ఆమె తన తల్లిని 'అక్కయ్యా' అని ఆప్యాయంగా పిలిచేది. తను మాత్రం ఆమెను 'నాగరత్నం' అని పిలుస్తుంటే తల్లి — 'తప్పు. అలా పేరు పెట్టి పిలవకూడదు. పిన్ని అని పిలవాలి' అని మందలించేది కోపంగా. కాని, తను వినేదికాదు. 'వాళ్ళదీ, మనదీ ఓ కులమైనంత లోనే వరస పెట్టి పిలవాలనుందా?" అని ఎదురు ప్రశ్న వేసేది పెంకెగా.

'శమైతాంగి'

కాని, నాగరత్నం కూతురు రామలక్ష్మి మాత్రం తన తల్లిని పెద్దమ్మా అని పిలిచేది ప్రేమగా. తనతోకూడా చనువుగా, చేరికగా ఉండడానికి ప్రయత్నించేది కాని, ఎందుకనో తనకి రామలక్ష్మి అంటే పొత్తిగా గిట్టేది కాదు. అందుకు కారణం వాళ్ళు తనుకంటే అన్ని విధాల తక్కువగా ఉండటమేను. పైగా ఆ అమ్మాయి తల్లి నడిగి రోజూ ఏదో ఒకటి తీసుకెళుతూ ఉండేది— 'పెద్దమ్మా! మా అమ్మ అది ఇమ్మంది, ఇది ఇమ్మంది' అంటూ.

ఆ అమ్మాయి అలా అన్నీ దేవిరించి పట్టుకెళ్ళడం తన కోపానికి కారణ మయ్యేది. 'రోజూ వాళ్ళ కెందు కిస్తావు అడిగిన వన్నీ?' అని పోట్లాడేది తను.

'తప్పమ్మా, అలా అనకూడదు. అందర్నీ అడుగుతారా వాళ్ళు? మనం కావలిసినవాళ్ళం గనక చనువుకొద్దీ అడిగి పట్టుకెళతారు. మన కింత ఉంది గనక ఇస్తాము. పూర్వజన్మలో చేసుకున్న పుణ్యం కొంది ఈ జన్మలో దేనికీ లోటు లేకుండా బ్రతుకుతున్నాము. ఈ జన్మలో చేసిన పుణ్యానికి మళ్ళీ జన్మలో సద్గతులు కలుగుతాయుట' అనేది తల్లి నవ్వుతూ, తన కోపాన్ని తగ్గించడానికి ప్రయత్నిస్తూ.

ఓ వేళ ఆ అమ్మాయి రాకపోయినా, వాళ్ళ కోసం ప్రతిది దాచి పెట్టి ఉంచి మరీ ఇచ్చేది తల్లి.


'ఏం, మీ నాన్న ఉద్యోగం చేయడం లేదూ? ఆ డబ్బంతా ఏం చేస్తున్నారూ?'

ఓ సారి రామలక్ష్మి చేని కొంటూ వస్తే అక్కడను వాలడి ప్రశ్నించింది దళా.

ఆ మాటకి రామలక్ష్మి ఏదో చెప్పబోయి చెప్పలేక ఏడ్చేయడమూ, అది చూసి తల్లి తనని మొహం వాచేలా తిట్టడమూ జరిగింది. రామలక్ష్మి తండ్రి గూడ్సు బండి డ్రైవరు. జీతం ఎక్కువే అయినా, ఆ జీతమంతా తన తాగుడికి, పేకాటకు, చెడు తిరుగుళ్ళకు ఖర్చు పెట్టేసేవాడు. ఇల్లు గడవడం కష్టంగా ఉండేది. రామలక్ష్మి కాక మరో ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆ పిల్లల ఆకలి మంటలు చల్లార్చడానికిగాను నాగరత్నం కుట్టిన బట్టలకు కాజాలు కుట్టి, గుండీలు కుట్టి, విస్తరాకుల పొట్లాలు కట్టి, లేసు అల్లి, అప్పడాలు వత్తి, విస్తళ్ళు కుట్టి కొట్లకు వేసి వచ్చే రాబడితో సంసారాన్ని వీధిలో పడకుండా గుట్టుగా గడుపు కొస్తుండేది. ఆ సంగతులన్నీ తనకు తెలుసు. అయినా, అమ్మకున్నంత కనికరం, జాలి తన హృదయానికి ఉండేవి కాదు.

రామలక్ష్మి సౌన్నిహిత్యంతో ఆడినా, తను సహించలేకపోయేది. ఆ అమ్మాయి కట్టుకునే బట్టలన్నీ తన ఒంటిమీద వెలిసి చిరిగిపోయినవే. వాటిని కట్టుకుని అపురూపంగా వాడుకునే ఆ పిల్లని చూస్తే తనకు ఏడిపించాలని, వెక్కిరించాలని బుద్ధి పుట్టేది. తన మాటలకు కళ్ళనీళ్ళ పర్యంతమయి మొహాన్ని కందేలా చేసుకున్న ఆ పిల్లనుచూసి తను లోలోపల ఆనందించేది.

రామలక్ష్మి తండ్రి ఓ రోజు బాగా తాగి డ్యూటీకి వెళ్ళాడు. అంతే. అతను తిరిగి రాలేదు. ప్రాణం లేని అతని శరీరం మాత్రం చేరింది ఇంటికి. ఆ తరవాత రామలక్ష్మి వాళ్ళు ఆ ఊరు విడిచి పెట్టి వెళ్ళిపోయారు ఎక్కడికో. అప్పటి కిప్పుడు మళ్ళీ చూస్తున్నది ఆ రామలక్ష్మిని. కాని, పాత రోజుల్నాటి పేద రామలక్ష్మిని కాదు తను చూసేది. తను చూస్తున్నది ఇంకో రామలక్ష్మిని... గొప్పింటి ఇల్లాలిని, ఓ ఆఫీసరు భార్యగా చూస్తున్న దిప్పుడు. ఇదెలా సంభవం? నమ్మలేనట్లు, కల చూస్తున్నట్లు, ఓ గారడీ చూస్తున్నట్లు, సినిమా దృశ్యం చూస్తున్నట్లు, మతి భ్రమిస్తున్నట్లుగా ఉంది కామేశ్వరికి. ఆమె కళ్ళు ఎదుటి వ్యక్తిని నిశిత పరీక్ష చేస్తున్నవి. శరీరాన్ని చుట్టుకుని తన విలువని చాటి చెప్తున్న ఖరీదు గల పట్టుచీర, మెడనిండా ఆభరణాలు... ఎంత మారిపోయింది రామలక్ష్మి!



కుటీర శ్రేణి
చిత్రం—నవీన్‌కుమార్ సైలాన్ (సికిందరాబాదు)

ఇద్దరు పిల్లలూ బొద్దుగా, ముద్దుగా ఆరోగ్యంతో మిసమిస లాడుతున్నారు. ఒంటిమీద ఖరీదు గల గుడ్డ లున్నవి. మెడలో పగడాల నెక్లేస్, చెవులకు రాళ్ళ రింగులు, కాళ్ళకు బూట్లు, జడలకు సిల్కు రిబ్బన్లు ఉన్నాయి. వాళ్ళను చూస్తుంటే తన బాల్యంలో తను అనుభవించిన వైభవం గుర్తొస్తున్నది తిరిగి.

ఓ సారి తన జడ రిబ్బన్ పోయింది ఎక్కడో. పోతే పోయిందిలే అని ఊరు కుంది నిర్లక్ష్యంగా. కాని, ఆ మరునాడు అదే రిబ్బన్ రామలక్ష్మి జడలో ప్రత్యక్ష మయింది. దాన్ని చూస్తూనే అది తనదిగా గుర్తించిన తనకు ఎంతైనా కోపం వచ్చింది రామలక్ష్మి మీద.

'ఇంట్లో దనువుగా తిరుగుతూ చేతికి దొరికింది ఎత్తుకు పోయే వరకూ వచ్చావన్న మాట!' కోపంతో రెచ్చిపోతూ అరిచింది తను.

ఆ మాటకి రామలక్ష్మికి కళ్ళలో నీళ్ళు తిరిగాయి. 'నేను ఎత్తుకుపోలేదు, కాముడూ! ఈ రిబ్బను మా అమ్మకు రాత్రి నీళ్ళు తెస్తుంటే కనిపించిందట రోడ్డుమీద— తెచ్చి నా కిచ్చింది. ఉతికి వేసుకున్నాను. ఇది నీదే అయితే తీసుకో. అంతేగాని, నన్ను దొంగ అని మాత్రం అనకు' అని అప్పటి కప్పుడు ఆ రిబ్బను జడనుంచి ఊడదీసి తన ముందు పారేసి ఏడుస్తూ ఇంటికి వెళ్ళిపోయింది.

ఆ రోజు తను పారేసుకున్న రిబ్బన్ తీసుకున్నందుకే రామలక్ష్మిని ఎన్నో మాట లంది కాని, ఈ రోజు తన కూతురికి చౌక రకం రిబ్బన్ కొని పెట్టడానికే తన దగ్గర తాహతు లేదు. గతాన్ని జ్ఞప్తికి తెచ్చు కుంటున్న మనసు మూలిగింది బరువుగా.

మాటా మంతీ లేకుండా కామేశ్వరి తన వైపు రెప్ప లార్పకుండా చూడటం రామలక్ష్మి భరించలేకుండా ఉన్నది. "కూర్చో, కామేశ్వరీ, అలా చిక్కి పోయావేం? ఈ అమ్మాయి మీ పెద్దమ్మాయా? మగపిల్లలు లేరూ? పెద్దమ్మ ఎక్కడ ఉంది? కులాసాగా ఉందా? సావిత్రి నే ఊరు ఇచ్చారు? తనకి పిల్ల లెంత మంది? గోపి, హరి ఎక్కడ ఉన్నారు? వాళ్ళకి పెళ్ళిళ్ళు అయ్యాయా?" రామలక్ష్మి ఫుల్‌స్టాప్ లేకుండా ప్రశ్నల్ని గుప్పిస్తుంటే కామేశ్వరి తేరుకుని ఈ లోకంలోకి వచ్చింది. సిగ్గుతో, వేదనతో పాలిపోయిం దామె వదనం. 'ఎలా చెప్పను, రామలక్ష్మీ, నా వాళ్ళ గురించి? చితికిపోయిన నా పుట్టింటి వారి గురించి ఏ మొహంతో చెప్పగలను? ఉన్నత దశలోకి వెళ్ళిన వాళ్ళ గురించి గర్వంగా, సంతోషంగా చెప్ప గలము కాని, చితికిపోయిన సంసారం గురించి ఎలా చెప్పను?' మూలిగిం దామె అంతరాత్మ. 'మా నాన్నగారితోనే మా సంపాదన పోయింది. మా కష్టాలు ఆరంభ మయ్యాయి.' లోలోపల గొణుక్కుంది కాని, పైకి వ్యక్తం చేయలేకపోయింది.

"పెద్దమ్మ ఎక్కడ ఉంది? తనని చూసి ఎన్నో ఏళ్ళయింది." ఆత్రంగా అడిగింది రామలక్ష్మి.

"మీ పెద్దమ్మ ఇక్కడే ఉంది కాని, త నిప్పుడు నిన్ను గుర్తు పడుతుందో, లేదో?" కామేశ్వరి గొంతు వణికింది సన్నగా.

"ఏం? ఏమయింది తనకు?"

"మా పెద్దమ్మకు పక్షవాతం జరిగింది, రామలక్ష్మీ! ఇప్పుడు కొద్దిగా నయం. తీసుకొస్తానుండండి." చిన్న ప్పుడు త నెరిగి ఉన్న రామలక్ష్మి అయినా, అంతస్తు పెరిగిన ఆమెను మన్నించ డం తన విధి అనుకుంది కామేశ్వరి.

" 'అండీ' అని పిలిచి నన్ను అవమా నించకు, కామేశ్వరీ! ఈ రోజు అదృష్ట వశాత్తూ ఓ ఆఫీసరు భార్య నైనంత మాత్రాన్నే నీకూ, నాకూ మధ్య పాత స్నేహం, చుట్టరికం ఉన్నాయనే సంగతి నీవు మరిచిపోయినా, నేను మరిచిపోగలనా? నేను నీ చిన్ననాటి స్నేహితురాలు రామలక్ష్మినే! నన్ను రామలక్ష్మి అనే పిలుపు—నాకు సంతోషంగా ఉంటుంది."

'మనం స్నేహితులమా!' నవ్వుకుంది కామేశ్వరి బాధగా. 'ని న్నెప్పుడన్నా స్నేహంగా చూశానా? ఎప్పుడూ ఎగతాళి చేసి ఏడిపించడానికే చూశాను గాని! అదంతా మరిచిపోయావా నువ్వు? కాని, నేను మరిచిపోలేకుండా ఉన్నాను. అందుకే ఈ బాధ.'

"మా ఆఫీసులో ఓ క్లర్కు, మన వాళ్ళేనట. వెళ్ళివాళ్ళ ఆడాళ్ళతో పరిచయం చేసుకుని, రేపు రమ్మనమని చెప్పిరా అంటే వచ్చాను. ఆ క్లర్కు మీ వారని, తిరిగి నిన్ను చూస్తానని అనుకోలేదు సుమా. ఈ రోజు నాకు చాలా సంతోషంగా ఉంది." గతాన్ని తలుచుకుని కామేశ్వరి సిగ్గు పడుతున్నట్లు ఆమె మొహంలో తొంగి చూసే నీలినీడల్ని గమనించి అలా సంభాషణను మార్చింది రామలక్ష్మి.

పిల్లల్ని దగ్గరగా పిలిచి, "అక్క అవుతుంది ఆ పాప. పోయి ఆడుకోండి" అంది నవ్వుతూ. ఆ పిల్ల లిద్దరూ కామేశ్వరి కూతురు దగ్గరికి వెళ్ళి కబుర్లు మొదలుపెట్టారు. 'చూశావా, పిల్లలు ఎంత తేలిగ్గా కలిసిపోతారో!' అన్నట్లు కామేశ్వరి వైపు చూసి నవ్విం దామె.

అవును. వాళ్ళవి పసి హృదయాలు. వాటిలో కసికీ, కార్పణ్యానికీ తావు లేదు. అందుకే అంత తేలికగా కలిసిపోయాయి. కాని, తనే కలవలేక పోతున్నది అంతస్తు పెరిగిన రామలక్ష్మితో.

"అమ్మని తీసుకొస్తానుండు." ఇంట్లో కెళ్ళి కరువు తీరా ఏడ్చి వస్తేనే గాని, తన హృదయంలోని భారం దిగి పోదని అనిపిస్తున్నది మనసుకి. కామేశ్వరి లేచి లోపలికి వెళ్ళబోయేంతలోనే— "ఎవరే, అమ్మాయీ, వచ్చింది?" అంటూ ఓ ముసలావిడ ఇవతలి కొచ్చింది.

"అదిగో అమ్మ, ఆవే మీ పెద్దమ్మ.

ఎలా ఉందో చూశావా?" కామేశ్వరి మొహాన్ని దించుకుంది బాధగా.

"ఎవరూ? పెద్దమ్మా?!" రామలక్ష్మి విప్పారిన మొహంతో ఆమె దగ్గరగా వెళ్ళి మీద చెయ్యివేస్తూ, "పెద్దమ్మా!" అంది ఆప్యాయంగా. కాని, రామలక్ష్మి మాటలు ఆమెకు వినిపించలేదు. మళ్ళీ ఆ మాటనే రెట్టించింది "ఎవరమ్మా మీరు?" అని కళ్ళకి చేయి అడ్డం పెట్టుకుంటూ.

"అమ్మకి చూపు ఆనడం లేదు. చెవులు వినిపించడం లేదు. ఒక్కోసారి మతి స్థిమితంగాకూడా ఉండదు."

ఆ మాటలు వింటూనే రామలక్ష్మి అదిరిపడింది. ఒకనాడు తను పెద్దమ్మా అని పిలిస్తే ఎంతో మురిసిపోయి ఆప్యాయతను పంచి పెట్టిన తన పెద్దమ్మని ఆర్ద్రమైన మనసుతో చూడ సాగింది రామలక్ష్మి.

"ఏమంటున్నావమ్మా? నా కేమీ వినిపించడం లేదు. ఊరు పొమ్మం టున్నది, కాడు రమ్మంటున్నది. ఈ వయసులో నే నింకా ఎవర్ని ఉద్ధరించాలి?" దుఃఖంతో వృద్ధురాలి గొంతుకు వణికింది:

కామేశ్వరి దగ్గరగా వెళ్ళి చెవి పక్కను నోరు పెట్టి గట్టిగా అరిచి చెప్పింది: "రామలక్ష్మి వచ్చిందమ్మా. మనం రాజమండ్రిలో ఉండగా మనింటికి వచ్చేది, ఆ అమ్మాయి గురించి నువ్వు ఇప్పటికీ అంటుంటావే? ఆ రామలక్ష్మి వచ్చింది."

"అలాగా?ఏమా అమ్మె! బాగున్నావా?" ఆ వృద్ధురాలు రామలక్ష్మిని అక్కున చేర్చుకుని, "ఎన్నాళ్ళకి చూశానమ్మా నిన్ను! అమ్మ బాగుందా? చెల్లెళ్ళు, తమ్ముడు ఏం చేస్తున్నారు? పెళ్ళి మీ పిల్లలా?" అంది.

"నన్ను గుర్తుపట్టావా, పెద్దమ్మా?" అప్పటికి రామలక్ష్మి గొంతు పెగిలింది. ఆ వృద్ధురాలి ఎదమీద మొహం దాచు కుంటూ వచ్చే దుఃఖాన్ని ఆపుకోవడానికి ప్రయత్నించసాగింది ఇంతవరకూను.

"కళ్ళతో నీ రూపం పూర్తిగా చూడక పోయినా, నీ గొంతుని మరిచిపోనమ్మా. తెల్లవారితే చాలు పెద్దమ్మా అని నోరారా పిలుస్తూ నా వెనకాలే తిరిగేదానివి. అటువంటి నిన్ను ఎలా మరిచి పోగల నమ్మా? ఈ బొందిలో ఈ ప్రాణం ఉన్నంతవరకూ నీ పిలుపు వినిపిస్తున్నట్టే ఉంటుంది. చూశావా నీ పెద్దమ్మ స్థితి ఎలా దిగజారిపోయిందో?" గాజుగోళాల్లా ఉన్న కళ్ళను తుడుచుకుం దామె. ఆమెను ఊరడించగల శక్తి తనకు లేదనిపించింది రామలక్ష్మికి.

కామేశ్వరి వాళ్ళ ఇంటి పరిస్థితంతా చెప్పింది— "ఇస్తానన్న కట్నం ఇవ్వలేదనే నెపంతో సావిత్రిని భర్త వదిలేశాడట. సావిత్రి ఏదో ఊళ్ళో గ్రామసేవికగా పనిచేస్తున్నదట. సుశీలకం వచ్చి గోపీకి మూరేళ్ళ జీవితం పూర్తయి పోయిందట. వారి మంచి ఉద్యోగంలోనే ఉండి పెళ్ళి చేసుకుని, భార్యా బిడ్డలతో ఎక్కడో సుఖంగానే ఉంటున్నాడట. కాని, అతనికి తల్లి సంగతే పట్టదట. 'ఆ మతిలేనిది నా దగ్గర ఉంటే నా పరువు పోతుంది' అంటాడట. కొడుకు కాదన్నా, కూతురేలా కాదంటుంది తల్లిని? అమ్మని నా దగ్గరే ఉట్టి పెట్టుకున్నాను. ఇదీ నా పుట్టింటి ముచ్చట" అని.

కట్టిన బట్ట కాస్త వెలిగినట్టు కని పిస్తే దాన్ని కట్టుకోవడానికి అసహ్యించు కునే కామేశ్వరి ఒంటిమీద చిరిగిన చీర ఉన్న దిప్పుడు. అన్నంలోకి మంచి కూర లేక ఆ కంచాన్ని కాలితో తన్నే కామేశ్వరి అర్థాకలి బ్రతుకు బ్రతుకు తున్న దిప్పుడు. ఆ ఇల్లు, ఆ పరిసరాలు, ఆ మనుష్యులను చూస్తుంటే వాళ్ళెంత దయనీయంగా బ్రతుకుతున్నారో రామ లక్ష్మికి అర్థం అవుతూనే ఉంది. ఆ సాయం అక్కడే కూర్చుని కామేశ్వరి ... ఇంకా పెంచేకన్నా ... ఉభయులకూ శ్రేయస్కరం అనిపించింది.

ఒకనాడు గర్వంగా, అహంకారంగా తిరిగిన కామేశ్వరిలో ఇప్పుడు ఆ చిహ్నాలు మచ్చుకైనా లేవని గ్రహించింది రామ... పరిస్థితులు మనిషిని దానిని చేసు కుంటాయి అంటే ఇదే కాబోలు అను కుంది బాధగా. తన ఒంటిమీద పట్టుచీర, ఆభరణాలు— అన్నీ కట్టలేకపోయినట్టు అడబలాగా అనిపించసాగాయి. ఈ సంపద, కారు, హోదా— అన్నీ అస్థిర మైనవేను. ఏదీ శాశ్వతం కాదు. రామ లక్ష్మికి ఎప్పుడో తను చదువుకున్న ఓ పద్యం గుర్తుకువచ్చింది— 'సిరి తా వచ్చిన వచ్చును సలలితముగ నారికేళ సలిలము భంగిన్, సిరితా పోయిన పోవును కరి మ్రింగిన వెలగపండు కరణిని సుమతీ' అని. అదే మననం చేసుకుంటూ కళ్ళు మూసుకుంది గట్టిగా. మూసుకున్న కళ్ళ లోంచి నీళ్ళు బొట్లుగా కిందకు రాలి ఇంకిపోయాయి. ★


## క్లియరసిల్ లో క్రొత్త ఏమిటి? క్రొత్త అల్ట్రాబ్లెండ్ ఫార్ముల్యా మొటిమలను మాయంచేసి మిగతా ముఖాన్ని కాపాడుతుంది.




**మొటిమలు పెరుగుదలలో ఒక భాగము:** చిన్నవాళ్ళు వయసు పెరుగుతున్నప్పుడు గ్రంధులు చర్మానికి కావలసిన దానికంటే ఎక్కువ నూనెను ఉత్పత్తి చేయటంవల్ల ఆ నూనె చర్మము యొక్క సూక్ష్మ రంధ్రాలను అడ్డువడి మొటిమలు ఏర్పడతాయి. అది ప్రకృతి సిద్ధమైన విషయం. మొటిమలు వస్తాయి, పోతాయి. మీ మొటిమల సమస్యకు జవాబు—సరియైన ఆహారం, తగినంత వ్యాయామం, పరిశుభ్రత, మొటిమ లను మాయం చెయ్యటానికి ప్రత్యేకంగా సూత్రీకరించ బడిన మందు. క్లియరసిల్ అమోఘమైన మొటిమల మందు—చర్మవ్యాధుల స్పెషలిస్టులు నిర్ణయించే ఔషధాలే ఇందులో ఉన్నాయి.

**క్రొత్త అల్ట్రాబ్లెండ్ ఫార్ముల్యా:** ముఖమంతటా రాయటానికి ప్రత్యేకంగా తయారుచేయబడినది. మొటిమ లను మాయంచేస్తూ, అవి వ్యాపించకుండా ఉంచేటందుకు అల్ట్రాబ్లెండ్ ఫార్ముల్యా తోడ్పడుతుంది. అది మీ ముఖవర్ణంలో కలిసిపోతుంది (పిండిగా ఉండి పోవటం మచ్చలుగా కనిపించటం జరుగదు)—ఎంతో మృదువుగా రాయటానికి వీలుగా ఉండి మొటిమలపై పనిచేస్తూ వాటిని దాచిపెడుతుంది.




**ఒక్కసారిగా ఫలితాలను ఆశించకండి:** మొటిమలు పెరుగుదలలో ఒక భాగము కావటం వల్ల, అవి వస్తాయి, పోతాయి. ఏమందూ కూడా ఒక్కసారిగా ఫలితాల నియ్యజాలదు, కాని క్లియరసిల్ మాత్రము మీ మొటిమల సమస్యను అదుపులో పెట్టటానికి విశ్వసనీయమైన మార్గము. ప్రతి ఉదయం మరియు రాత్రి, ముఖమంతటా, మొటిమలపై కొంచం ఎక్కువగా క్లియరసిల్ రాయండి. మీరు ప్రతిరోజూ క్లియరసిల్ వాడితే క్రమంగా మీ చర్మంలో చక్కని మార్పువచ్చి అది నున్నగా శుభ్రంగా తయార వుతుంది—ఎంతో అవసరమైన వయసులో మీకు ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తుంది.




# క్లియరసిల్

అమోఘమైన మొటిమల మందు

రిచర్డ్‌సన్ హిందూస్థాన్ లిమిటెడ్ వారి విశ్వసనీయమైన ఉత్పాదన